**పోలీస్ కమీషనర్ కార్యాలయము, విజయవాడ సిటీ**

**పత్రికా ప్రకటన** **తేది.08.10.2021**

## పోలీస్ సంక్షేమ కార్యక్రమంలో భాగంగా నూతనంగా ఏర్పాటు చేసి పోలీస్ "ఫుడ్ క్యాంటీన్", "పోలీస్ జిమ్", "మహిళా పోలీస్ డార్మెటరీ", "కార్ సర్వీసింగ్ సెంటర్" మరియు "పోలీస్ పెట్రోల్ బంక్ నందు అదనంగా రెండు పెట్రాల్ పంపులను, ఒక రూమ్"ను ప్రారంభించిన పోలీస్ కమీషనర్ గారు

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ నందు పోలీస్ సిబ్బంది సంక్షేమంలో భాగంగా పోలీస్ సిబ్బంది వెల్ఫేర్ దృష్ట్యా అన్ని రకార చర్యలను విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారు తీసుకోవడం జరుగుంది.

ఈ సందర్భంగా సిబ్బంది సంక్షేంమం దృష్ట్యా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ గ్రౌండ్స సముదాయం నందు నూతన హంగులతో 1) పోలీస్ జిమ్, 2) పోలీస్ ఫుడ్ క్యాంటీన్, 3) మహిళా పోలీస్ డార్మెటరీ, 4) కార్ సర్వీసింగ్ సెంటర్ మరియు 5) పోలీస్ పెట్రోల్ బంక్ నందు అదనంగా రెండు పెట్రోల్ పంపులు, ఒక రూమ్‌ను పోలీస్ కమీషనర్ గారి చొరవతో సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ఆధునిక హంగులతో తీర్చిదిద్ది అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి గారి పర్యవేక్షణలో వాటిని దసరా నవరాత్రుల పర్వదినాలలో పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా ది.08.10.2021వ తేదీన ప్రారంభించడం జరిగింది.

⇨ పోలీస్ సిబ్బంది శారీరక దారుఢ్యాన్ని పెంపొందిచుకోవడానికి ఆహ్లాదకర వాతావరణలో వివిధ రకాల నూతన జిమ్ సామాగ్రిని ఏర్పాటు చేసి నూతన హంగులతో పోలీస్ జిమ్ ఏర్పాటు చేయడం జరిగింది.

⇨ పోలీస్ సిబ్బంది నిత్యం విధులలో వివిధ డ్యూటీలకు వెళ్ళి వచ్చు సమయంలో సిబ్బంది సమయానికి ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గ్రహించిన పోలీస్ కమీషనర్ గారు పోలీస్ ఫుడ్ క్యాంటీన్‌ను అధునిక హంగులతో ఉదయం మరియు సాయంత్రం టిఫిన్, టీ మధ్యహ్నం భోజనం అందించేలా నూతన భవనంలో ఏర్పాటు చేయడం జరిగింది.

⇨ మహిళా పోలీస్ సిబ్బంది వివిధ రకాల బందోబస్తులకు, ఎస్కార్ట్ విధులకు వెళ్ళి తిరిగి వచ్చిన తరువాత వారు బట్టలు మార్చుకోవడానికి మరియు కాసేపు విశ్రాంతి తీసుకోవడానికి సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గ్రహించిన పోలీస్ కమీసనర్ గారు మహిళా సిబ్బంది సంక్షేమం దృష్ట్యా ఆహ్లాదకర వాతావరణంలో నూతనంగా నిర్మించిన భవనంలో మహిళా డార్మెటరీ నిర్మించడం జరిగింది.

⇨ పోలీస్ కమీషనరేట్ పరిధిలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలోని రక్షక్, ఇంట్రసెప్టర్, క్రైమ్ స్పాట్, వి.ఐ.పి. ఎస్కార్ట్ వాహనాలు, బస్సులు మరియు ఇతర పోలీస్ వాహనాలను శుభ్రం చేసుకోవడానికి సరైన సర్వీసింగ్ సెంటర్ లేకపోవడంతో ఎం.టి. సిబ్బంది పడుతున్న ఇబ్బందులను గ్రహించిన పోలీస్ కమీషనర్ గారు వారి చొరవతో హైడ్రాలిక్ ద్వారా ఏర్పాటు చేసిన నూతన హంగులతో తీర్చిదిద్దిన కార్ సర్వీసింగ్ సెంటర్‌ను నిర్మించడం జరిగింది.

⇨ పోలీస్ సర్వీసింగ్ సెంటర్ నందు గల పెంట్రోల్ బంక్ నందు అధనంగా ఏర్పాటు చేసిన రెండు పెట్రోల్ పంపులను మరియు పెట్రోల్ బంక్ సిబ్బంది కొరకు నూతనంగా నిర్మించిన ఒక రూమ్‌ను పోలీస్ కమీషనర్ గారి చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.

ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది సంక్షేమం దృష్ట్యా పోలీస్ కమీషనర్ గారు తీసుకుంటున్న చొరవకు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది హర్షం వ్యక్తం చేసినారు.

ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాలలో ఈస్ట్ డి.సి.పి. శ్రీ హర్షవర్ధనరాజు, అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి డి.మేరీ ప్రశాంతి, టెక్నికల్ వింగ్ డి.సి.పి. శ్రీ ఏ.బి.టి.ఎస్. ఉదయరాణి మరియు సౌత్ ఏ.సి.పి. శ్రీ రమేష్ బాబు, ఆర్మడ్ రిజర్వ్ ఏ.సి.పి. శ్రీ చెంచి రెడ్డి, ఆర్.ఐలు, ఆర్.ఎస్.లు మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

--xx--